బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ఆగస్టు 27 : బోథ్‌కు చెందిన ఆనందరావ్ రవితేజ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు సురేందర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, అల్లకొండ ప్రశాంత్ ఉన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

బోథ్, ఆగస్టు 27 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ రమేశ్ అన్నారు. మంగళవారం బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేడు సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ల అనే అంశంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ విఠల్, ఎన్ఎస్ఎస్ పీవో యూనిట్-1,2 నాందేవ్, నగేశ్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నాభావు సాఠే జయంతి

నార్నూర్, ఆగస్టు 27 : సోనాపూర్ గ్రామంలో అన్నాభావు సాఠే జయంతిని మంగళవారం నిర్వహించారు. అన్నాభావు సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాథోడ్ శ్రావణ్, మాజీ సర్పంచ్ జాదవ్ సుజాత పరమేశ్వర్, జాదవ్ సోహన్‌సింగ్, వసంత్‌సింగ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

ఇచ్చోడ(సిరికొండ), ఆగస్టు 27: ఏజెన్సీ ప్రాంత సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిరికొండ మండలంలో బంద్ విజయవంతం చేయాలని ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడారు. ప్రత్యేక జీవో నంబర్ 3 అమలు చేయాలని, బ్లాక్ ల్యాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆదివాసీ నాయకులు పాండు, రఘురాం, అమృత్‌రావ్, లస్మన్న, అనిల్ పాల్గొన్నారు.

రుణమాఫీ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్

ఇచ్చోడ, ఆగస్టు 27: ఇచ్చోడలోని రైతు వేదికలో మంగళవారం రూ.2 లక్షల రుణమాఫీ కాని రైతుల సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న వారి మాఫీ ఎలా అమలు చేయబోతున్నారో రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావ్, సంచాలకుడు గోపి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించారు. రుణమాఫీ కాని రైతుల దగ్గర నుంచి క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో జాదవ్ కైలాస్, ఏఈవోలు సంజీవ్ నాయక్, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

నలుగురు దొంగలు అరెస్ట్

ఎదులాపురం, ఆగస్టు 27 : కేఆర్‌కే కాలనీలో ఓ ఇంట్లో తులం బంగారం, 19 తులాల వెండి దొంగతనం చేసిన నలుగురు దొంగలను మంగళవారం అరెస్ట్ చేసినట్లు మావల ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. ఇదే కాలనీలో నివాసముంటున్న పుణ్యేశ్వరి ఇంట్లో నుంచి ఈ నెల 21వ తేదీన రక్షాబంధన్ పండుగ ఊరికి వెళ్లింది. ఇంట్లో ఉన్న తులం బంగారం, పట్టగొలుసులు దొంగతనమైనట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఉదయం అదే కాలనీ చెందిన అర్బాజ్, శభాష్, సోహెల్, వాజీద్ అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మూడు తులాల పట్టగొలుసు, రికవరీ చేసినట్లు తెలిపారు. వీరితో పాటు ఉన్న అశోక్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

గణేశ్ నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

సారంగాపూర్, ఆగస్టు 27: గణేశ్ నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్వర్ణ గ్రామంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలపై యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్ చేసుకోవాలని, మండలపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల యుత్ సభ్యులు పాల్గొన్నారు.

పల్లెలు పరిశుభ్రంగా ఉండాలి

లక్ష్మణచాంద, ఆగస్టు 27: పల్లెలు పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాధిక ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. పాఠశాలలో చేపడుతున్న పరిశుభ్రత చర్యలను పరిశీలించారు. సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 27 : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్యాధికారి రాజేందర్ అన్నారు. నిర్మల్‌లోని సోఫినగర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఆరోగ్య కమిటీలతో మాట్లాడి చేపట్టాల్సిన ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో నిర్వహణ అధికారి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డేనియల్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల్ వైద్య కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 27: నిర్మల్ వైద్య కళాశాలలో ఆల్ ఇండియా కోటాకు మొదటి సంవత్సరానికి ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్లు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆల్ ఇండియా కోటా ద్వారా నిర్మల్ వైద్య కళాశాలకు 15 సీట్లు కేటాయించగా అధికారులు అడ్మిషన్లు నిర్వహించారు. తొలిరోజు ఒక విద్యార్థి అడ్మిషన్ పొందారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 27: మహిళలు తీసుకున్న రుణాలతో ఆర్థిక ప్రగతి సాధించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ శోభ అన్నారు. నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో మహిళా సంఘాల రుణ వితరణ కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘాలకు రూ. 100 కోట్ల చెక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో విజయలక్ష్మి, బ్రాంచి మేనేజర్లు, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

రాయిసెంటర్‌లే ఆదివాసీలకు న్యాయస్థానాలు

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 27 : రాయిసెంటర్‌లే ఆదివాసీలకు న్యాయస్థానాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్(బీ) గ్రామ పంచాయతీ పరిధిలోని పెందూర్‌గూడలో రూ.15లక్షలతో చేపడుతున్న రాయిసెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళావతి, నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్‌కు సన్మానం

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 27: నిర్మల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జేవీడీఎస్ ప్రసాద్ బదిలీ కాగా మంగళవారం కళాశాలలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలోప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వైద్యాధికారి సునీల్, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్: మార్కెట్ బంద్‌ను పాటించిన వ్యాపారస్తులు



ఇంద్రవెల్లి: మాట్లాడుతున్న తుడుందెబ్బ మండలాధ్యక్షుడు పూర్కా చిత్రు

ఇచ్చోడ: మాట్లాడుతున్న ఆదివాసీ నాయకులు

ఏజెన్సీ బంద్ సంపూర్ణం

- మూసివేసిన దుకాణాలు, పాఠశాలలు
- పలు చోట్ల నిరసన తెలిపిన తుడుందెబ్బ నాయకులు, ఆదివాసీలు

ఉట్నూర్: ఐటీడీఏ ముందు బైఠాయించిన ఆదివాసీలు

ఇచ్చోడ, ఆగస్టు 27 : ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తుడుందెబ్బ, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చోడలో ఏజెన్సీ బంద్ మంగళవారం ప్రశాంతంగా కొనసాగింది. ఆదివాసీ నాయకులు మండల కేంద్రంలో తిరుగుతూ తెరిచి ఉన్న దుకాణాలను బంద్ చేయించారు. జీవో నంబర్ 3 యథావిధిగా కొనసాగించాలని, ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ వేయాలని తుడుందెబ్బ రాష్ట్ర క్యాదర్శి కొడప నగేశ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ బిర్దిగోండ్ తోటి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నైతం శేఖర్, పవన్‌కుమార్, కాత్లే సాయి, మారుతి, నరేందర్, మహేందర్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్, ఆగస్టు 27: గుడిహత్నూర్‌లో తుడుందెబ్బ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. నాయకులు మండల కేంద్రంలో తెరచి ఉన్న దుకాణాలను మూసి వేయించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఎదుట సర్వీస్ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాయిసిడాం జంగు, నాగోరావ్, జగన్నాథ్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, ఆగస్టు 27: బజార్‌హత్నూర్‌లో తుడుందెబ్బ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఏజెన్సీ బంద్ ప్రశాంతంగా కొనసాగింది. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు పాండురంగ్, ఆదివాసీ నాయకులు నైతం రమేశ్, ముకుందరావ్, గంగాధర్, ఇస్తారి, ఉత్తమ్, సంతోష్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఆగస్టు 27: ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటుతో పాటు ఐటీడీఏలో 12 సంవత్సరాల నుంచి ఖాళీగా ఉన్న బ్యాక్‌లాక్ పోస్టుల భర్తీ, ప్రత్యేక ట్రైబల్ అడ్వాయిజర్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఏజెన్సీ బంద్ విజయవంతమైంది. ఇంద్రవెల్లి మండలంలోని వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల యాజమానులు సెలవు ప్రకటించారు. మండల కేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నుంచి పెట్రోల్ బంకు వరకు బైక్ ర్యాలీ తీశారు. మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై అసెంబ్లీలో ప్రసంగించాలని తుడుందెబ్బ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ తొమ్మిది తెగల సమన్వయకర్త బారిక్‌రావ్, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి రాందాస్, గౌరవాధ్యక్షుడు జుగ్నాక్ భరత్, ఉపాధ్యక్షుడు భరత్, డివిజన్ ఉపాధ్యక్షుడు పుర్కా హనుమంత్‌రావ్, విద్యార్థి సంఘం మండల ప్రధానకార్యదర్శి పృథ్వీరాజ్, తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షుడు సోయం వినోద్, కోశాధికారి జైరాం, కార్యదర్శి మురారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నార్నూర్, ఆగస్టు 27 : గాదిగూడ, లోకారి(బీ), నార్నూర్ క్రుమ్ భీం విగ్రహాల వద్ద ఆదివాసీ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, నాయకులు దీపక్, రూప్‌దేవ్, నాగోరావ్, గోవింద్, దేవ్‌రావ్, సోము, బాదిరావ్ పాల్గొన్నారు.

ఎదులాపురం, ఆగస్టు 27 : వలస వచ్చిన లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గణేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏజెన్సీలో బంద్‌లో భాగంగా ఆదిలాబాద్ బస్టాండు ఎదుట బస్సులు బయటకు రాకుండా బైఠాయించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు మనోజ్, రేణుక, ఇందిర, రాము, ప్రకాశ్, చందు పాల్గొన్నారు.

తలమడుగు, ఆగస్టు 27: తలమడుగు మండలంలో బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, మండలాధ్యక్షుడు పొచ్చన్న, మాజీ అధ్యక్షుడు భుజంగ్‌రావ్, కృష్ణ, ధర్మ పటేల్ పాల్గొన్నారు.

ఉట్నూర్, ఆగస్టు 27: ఉట్నూర్ డివిజన్ కేంద్రంలో ఆదివాసీల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలో ర్యాలీ తీసి ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తాకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావ్, ఆదివాసీ హక్కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కవల పిల్లలను ఆదుకుంటాం

ఇంద్రవెల్లి, ఆగస్టు 27 : మండలంలోని అందునాయక్‌తండా గ్రామానికి చెందిన వాగ్మారే గోవింద్ భార్య దీక్ష ఇటీవల ఇద్దరు కవల పిల్లలను జన్మనిచ్చి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ బాధితుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాగ్మారే దీక్ష మృతిపట్ల ప్రగఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులను బాలల సంరక్షణ కేంద్రానికి అప్పగించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. బాలల సంరక్షణ అధికారితో ఫోన్‌లో మాట్లాడి చిన్నారుల స్థితిగతులను వివరించారు. ఒక సంవత్సరం వరకు బాలల సంరక్షణ కేంద్రంలో ఉంచి చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇద్దరు కవల పిల్లలను బాలల సంరక్షణ కేంద్రానికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులతో పాటు అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ తన వంతుగా రూ.20వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, నాయకులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

లక్ష్మణచాంద, ఆగస్టు 27: లక్ష్మణచాందలోని పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సీఐ నవీన్ కుమార్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణేశ్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎస్ఐ సుమలత, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఉట్టి కొట్టి.. బూరెలు పెట్టి..

అన్నదానం చేస్తున్న మహిళలు

తాంసి, ఆగస్టు 27 : పొన్నారి శ్రీ మురళీకృష్ణ ఆలయంలో మంగళవారం వేకువజామున స్వామి వారికి అభిషేకాలు చేసి అటుకుల పాయసం నైవేద్యాన్ని సమర్పించారు. ముందుగా భజన గీతాలు ఆలపించి అర్ధరాత్రి ఉట్టి కొట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం(బూరెలు) చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సుభాష్, రాజేశ్వర్, విలాస్, పోతన్న, సురేందర్, రామన్న, మల్లయ్య, మహేందర్ పాల్గొన్నారు.

సహోదర భావంతో పండుగలు జరుపుకోవాలి

కుంటాల, ఆగస్టు 27 : కుంటాలలో మంగళవారం కృష్ణాష్టమి వేడకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల హాజరయ్యారు. సహోదర భావంతో శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమానికి పూజ చేసి ఆమె ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన దౌనెల్లి తండాకు చెందిన జట్టుకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ అవినాశ్ కుమార్, భైంసా రూరల్ సీఐ నైలు, కుంటాల ఎస్ఐ భాస్కరాచారి, పాత బస్టాండ్ ఉట్టి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నార్నూర్, ఆగస్టు 27 : మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని పరిశ్రమ శాఖ జీఎం పద్మభూషణ్ రాజు అన్నారు. నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఇందిరాకాంతి పథకం కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలంటే పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పలు పరిశ్రమల గురించి వివరించారు. సమావేశంలో ఎల్‌డీఎం ఉత్తపాల్, ఈడీఎం బండి రవి, మేనేజర్ రాహుల్, నీతి అయోగ్ పీవో రాహుల్, ఏపీఎం మైస రమేశ్, సీసీలు, వీవో సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవోకే సర్వ అధికారాలు ఇవ్వాలి

ఉట్నూర్, ఆగస్టు 27: గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు ఐటీడీఏ పీవోకే సర్వ అధికారాలు ఇవ్వాలని కోలాం సంఘం జిల్లా నాయకుడు కొడప నగేశ్ అన్నారు. సోమవారం ఉట్నూర్‌లోని ప్రెస్‌భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజనుల సమస్యలు ఐటీడీఏ పీవోనే పరిష్కరిస్తారు కాబట్టి సివిల్ సూట్ అధికారం కూడ ఉండాలన్నారు. ఇటీవల హైకోర్టు న్యాయమూర్తి సివిల్ సూట్ కేసులను జిల్లా కలెక్టర్‌కు బదిలీ చేయడం సరి కాదన్నారు. వారు సివిల్ కేసులలో కలెక్టర్ చుట్టూ తిరిగే ప్రసక్తి లేదన్నారు. తమకు అందుబాటులో ఐటీడీఏ పీవోనే ఉంటారన్నారు. కావున తమ సమస్యల పరిష్కారం పీవోదే అన్నారు. కావున సర్వం అధికారాలు పీవోకే ఉండాలని కోరారు. సమావేశంలో నాయకులు ఆత్రం ముకుందరావ్, మడావి మాణిక్‌రావ్, ఆత్రం భీంరావ్ పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలి

ఎదులాపురం, ఆగస్టు 27 : రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో రహదారుల భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన, జిల్లా లెవెల్ యాంటీ ర్యాగింగ్ కమిటీ మీటింగ్‌పై జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి సమావేశం నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, దవాఖానల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. అతివేగంగా వెళ్లే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించడంపై

మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అదనపు ఎస్పీ సురేందర్ రావు, ఉట్నూర్ ఆర్డీవో జీవకర్, ఆర్ అండ్ ఈఈ నర్సయ్య పాల్గొన్నారు.

ఏజెన్సీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

బేల, ఆగస్టు 27: ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన ఏజెన్సీ బంద్‌కు బేల మండల ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కుమ్రం భీం కాంప్లెక్స్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు సిడాం నందుకుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటు చేయాలని, ఐటీడీఏలో ఎన్నో ఏండ్లుగా 29 శాఖలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ జీవో నంబర్ 3ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో సోనేరావ్, రాయి సెంటర్ అధ్యక్షుడు మడావి భీంరావ్, జుగ్నాక్ మానిక్‌రావ్, నాందేవ్ పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి

భైంసా, ఆగస్టు 27 : ముథోల్ నియోజకవర్గానికి హైడ్రా రప్పించి చెరువులు, భూకబ్జాలు రక్షించాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కోమల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముథోల్ నియోజకవర్గంలో చెరువులు, భూకబ్జాలు జరిగిన చోట ప్రభుత్వం హైడ్రా ద్వారా గుర్తించాలన్నారు. ఇక్కడ నాయకులు సాయి, వికాస్, సాయినాథ్ ఉన్నారు.

జీతాలు రాక పారిశుధ్య పనులు బంద్

ముథోల్, ఆగస్టు 27 : ఎడ్‌బిడ్ గ్రామంలో పారిశుధ్య కార్మికులకు జీతాలు రాకపోవడంతో పారిశుధ్య పనులు బంద్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి శివ రెడ్డికి కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఐదు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు పేర్కొన్నారు. వేతనాలు ఇస్తేనే పారిశుధ్య పనులు చేస్తామని కార్మికులు తెలిపారు.

ఆస్తి పన్ను చెల్లించకుంటే ఆస్తులు జప్తు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 27 : ఆస్తి పన్ను చెల్లించకుంటే ఆస్తులను జప్తు చేస్తామని మున్సిపల్ ఆర్ఐ అనూఫ్ అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని ఇందిరమ్మ కాంప్లెక్స్‌లో దీర్ఘకాలికంగా ఆస్తిపన్ను చెల్లించని దుకాణాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులపై నమ్మకం కలిగేలా ఉండాలి

సోన్, ఆగస్టు 27 : వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిటిషన్లు ఇచ్చే వారితో మంచిగా మాట్లాడి పోలీసులపై నమ్మకం కలిగేలా ఉండాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు పరిసరాలను పరిశీలించారు. అనంతరం మొక్కనాటారు. సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. సిబ్బంది ఇబ్బందులను అడిగి తెలుసుకొని రికార్డును పరిశీలించారు. రాబోయే గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రతి గ్రామంలో నిమజ్జనానికి బందోబస్తు ఏర్పాటు చేసుకొని మండప ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ సాయికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

జైనథ్, ఆగస్టు 27 : జైనథ్‌లో ఔట్ రిచ్ మ్యాప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పది మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. . కార్యక్రమంలోమాజీ సర్పంచ్ దేవన్న, సంస్థ ప్రతినిధులు క్యారోలిన్ విగ్, స్లీవిన్, ఆంధ్రయ్య, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నిర్మల్ వైద్య కళాశాల దవాఖాన సూపరింటెండెంట్‌గా డాక్టర్ సరోజ

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 27: నిర్మల్ వైద్య కళాశాల దవాఖాన సూపరింటెండెంట్‌గా డాక్టర్ సరోజ నియమితులయ్యారు. ఇంతకుముందు నిర్మల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రం హెచ్‌వోడీగా ఆమె విధులు నిర్వహించారు. ప్రభుత్వం ఆమెను దవాఖాన సూపరింటెండెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రస్తుతం సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ సునీల్ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సరోజను వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ శ్రీనివాస్

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 27: నిర్మల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రస్తుత వైద్య కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ఉన్న డాక్టర్ శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన బాధ్యతలు స్వీకరించారు.

మందుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 27: రాష్ట్రంలోని దవాఖానలలోని ఫార్మసీ గదులలో మందుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఫార్మాసిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. ఇటీవల ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లోని ఫార్మసీ గదులలో ఎలుకలు మందులకు నష్టం కలిగించాయన్నారు. అన్ని దవాఖానలలోని ఫార్మసీలలో మందుల నిల్వలకురక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

బోథ్, ఆగస్టు 27: ధన్నూర్(బీ), కుచులాపూర్, బీర్లగొంది గ్రామాల్లో పారిశుధ్య పనులను మంగళవారం ఎంపీడీవో జీవన్ రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమంలో తాగునీటి కటకట

నార్నూర్, ఆగస్టు 27 : భీంపూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో రెండు రోజులుగా తాగునీటి కోసం తంటాలు పడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ పాఠశాలలో మూడు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులున్నారు. రెండు రోజులుగా కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి నీళ్లు లేవంటూ విద్యార్థులు వాపోతున్నారు